ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎల్‌ఓలు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని తహసీల్దార్ గంగాభవాని అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో అన్ని గ్రామాల బీఎల్‌ఓలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అర్హులైన వారందరినీ ఓటరు జాబితాలో చేర్పించాలని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎంఆర్‌ఐ భగత్‌రెడ్డి, ఆంద్రయ్య, శిక్షకులు ఎలికట్టె యాదగిరి, శ్యామ్మోహన్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు నిబద్ధతతో పనిచేయాలి

లింగాలఘణపురం: బీఎల్‌ఓలు ఓటరు జాబితా తయారీలో నిబద్ధతతో పని చేయాలని తహసీల్దార్ వినయలత కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 38 మంది బీఎల్‌ఓలకు ఓటరు జాబితాల తయారీపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు జయపాల్‌రెడ్డి, నరేందర్‌లు కొత్త ఓటర్ల నమోదు, డబుల్ పేర్ల తొలగింపు తదితర అంశాలకు సంబంధించిన విషయాలపై శిక్షణ ఇచ్చారు. సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసు, యాకన్న పాల్గొన్నారు.



బచ్చన్నపేట: మాట్లాడుతున్న తహసీల్దార్ గంగాభవాని

ఓటరు నమోదుపై అవగాహన పొందాలి

దేవరుప్పుల: వయోజనులైన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు ప్రక్రియ సజావుగా ఉండేలా అవగాహన పొందాలని తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫొటో ఎలక్ట్రోరల్ రోల్ 2వ ఎస్‌ఎస్‌ఆర్ 2023 బూత్ లెవల్ ఆఫీసర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతకు ఓటరు నమోదు, సవరణ, తొలగింపు, చిరునామా మార్పు, ఫొటో సవరణ వంటి మార్పులకు సంబంధించి సరైన ధ్రువీకరణ పత్రాలు అప్‌లోడ్ చేస్తూ దరఖాస్తు చేసుకున్న వారికి విధిగా ఓటు హక్కు కల్పించేందుకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ సదస్సులో అసెంబ్లీ లెవల్ మానటరింగ్ ట్రైనర్ మాచర్ల ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది కృపాకర్‌రెడ్డి, ఆర్‌ఐ రాజు, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురంలో.. తహసీల్దార్ వినయలత



దేవరుప్పుల: మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనలోనే రైతులకు కష్టాలు

చిల్పూరు: కాంగ్రెస్ పాలనలోనే రైతులు కరెంటు కష్టాలు పడ్డారని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండలంలోని లింగంపల్లిలోని రైతు వేదికలో బుధవారం 24 గంటలు కావాలా.. మూడు గంటలు కావాలా అనే నినాదంపై సర్పంచ్ ఏదునూరి రవీందర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ నాయకులను గ్రామాలకు రానివ్వొద్దని పిలుపునిచ్చారు. ఎంపీపీ సరితబాలరాజు, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఎంపీటీసీ కంకటి రవీందర్, ఫతేపూర్ సర్పంచ్ రూప్లా నాయక్, ఉప సర్పంచ్ కంకటి రాజన్న, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, నాయకులు భూక్య రమేష్‌నాయక్, రంజిత్‌రెడ్డి, రమేష్, హరీష్, రాజన్‌బాబు, శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

లింగాలఘణపురం: వచ్చే నెలలో హైదరాబాద్‌లో మందకృష్ణ ఆధ్వర్యంలో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేసేందుకు ఈ నెల 21న జనగామలో జరిగే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని జనగామ ఇన్‌చార్జ్ శ్యాం, ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్ నాగరాజు కోరారు. బుధవారం మండల కేంద్రం, కళ్లెం గ్రామాల్లో జరిగిన సన్నాహక సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. జనగామలో జరిగే సన్నాహక సభకు మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నారని, మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సోమరాజు, ముత్తయ్య, ఎల్లయ్య, నరేశ్, బొట్ల మధు, ప్యాట మహేందర్, యాకయ్య, ఆనంద్, బర్రె మల్లేశ్, విజయ్, బాబు పాల్గొన్నారు.

వర్గీకరణ చేయకుంటే కేంద్రంపై యుద్ధమే

బచ్చన్నపేట: ఎస్సీ వర్గీకరణను చేస్తూ పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని, లేని పక్షంలో కేంద్రంపై యుద్ధం చేస్తామని ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్ కొంపెల్లి అంబేడ్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న జనగామలో నిర్వహించే సన్నాహక సభను విజయవంతం చేయాలన్నారు. అల్వాల నర్సింగారావు, రాజు, అంజయ్య, అనిల్, శ్రీనివాస్, పర్శ రాములు, రాము, రంజిత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగరాజు

పేదలకు ఇళ్ల స్థలాల పరిశీలన

కొడకండ్ల: మండల కేంద్రంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలిచ్చేందుకు గతంలో కొనుగోలు చేసిన స్థలాన్ని బుధవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పరిశీలించారు. మాలకుంట సమీపంలోని 6.12 ఎకరాల స్థలాన్ని ఆయన పరిశీలించి ఇళ్ల స్థలాల ప్లాటింగ్‌తో పాటు కుంట నిండితే ఏమైనా ఇబ్బందులు తలెత్తుతాయా అనే అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించారు. డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మార్కెట్ చైర్మన్ రాము, సర్పంచ్, ఎంపీటీసీలు మదుసూధన్, విజయలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజయ్య ఉన్నారు.

జీపీ రికార్డుల పరిశీలన

జనగామ రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్‌లో భాగంగా బుధవారం పసరమడ్లలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జీపీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామంలో చేపట్టిన పనుల వివరాలు కార్యదర్శి రోజు వారి రిపోర్టులతో పాటు పలు రికార్డులు పరిశీలించారు. డీపీఓ రంగాచారి, ఎంపీడీవో హసీం, ఎంపీఓ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



స్థలం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ తదితరులు

రైతాంగానికి క్షమాపణ చెప్పాకే గ్రామాలకు రావాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపల్లి: వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని, 3 గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని ప్రకటించిన టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పాకే గ్రామాలకు రావాలని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మండలంలోని కోమళ్లలోని రైతు వేదికలో బుధవారం రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని మళ్లీ అంధకారంలోకి నెట్టాలని చూస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌నే కొనసాగించాలని రైతులతో తీర్మానం చేసి ఆమోదించారు. జెడ్పీటీసీ బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుమార్‌గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రవి, సర్పంచ్ మంజుల, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో వివక్ష తగదు



నిరసన తెలుపుతున్న యూఎస్‌పీసీ ప్రతినిధులు

దేవరుప్పుల: సమాజ నిర్మాతలుగా అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్య, ఉపాధ్యాయ ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారంలో పాలకవర్గాల వివక్ష తగదని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ జిల్లా ప్రతినిధులు విమర్శించారు. బుధవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రతినిధులు చంద్రశేఖర్‌రావు, ఆకుల శ్రీనివాసరావు, లక్ష్మయ్య, కళావతి మాట్లాడుతూ నిబంధనలు విరుద్ధంగా కొనసాగే ప్రైవేటు విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోకుండా నిబంధనల మేరకు నడిచే ప్రభుత్వ పాఠశాల పురోగతిపై శీతకన్ను తగదన్నారు. యూఎస్‌పీసీ ప్రతినిధులు నాగుల రాజు, యాదయ్య, సత్తయ్య, శాడ రవి, మండల నాయకులు శ్రీనివాస్, అఫ్సర్, రాము, నర్సింహులు, శ్రీనివాస్, అనిల్ కుమార్, లక్ష్మణ్, శ్రీలత, నిరంజనీ, నిహారిక, రమాదేవి పాల్గొన్నారు.

రేపు రైతు సమ్మేళన సభ

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అందించిన తోడ్పాటుతోపాటు భవిష్యత్ కార్యాచరణ కోసం రేపు(శుక్రవారం) దేవరుప్పుల, కోలుకొండలో తలపెట్టిన రైతు సమ్మేళన సభలను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల తాజా మాజీ అధ్యక్షుడు తీగల దయాకర్, బస్వ మల్లేషం పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సింగరాజుపల్లి, రామరాజుపల్లి, మాధాపురం పరిధి దుబ్బతండా తదితర గ్రామాల్లో రైతు సమ్మేళన సభల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. మంత్రి దయాకర్‌రావు రానున్నందున అధిక సంఖ్యలో రైతులను తరలించాలని సూచించారు. వైస్‌ఎంపీపీ విజయ్‌కుమార్ రెడ్డి, గ్రామ ఇంచార్జీలు సోమనర్సయ్య, రవి, సర్పంచ్ మల్లేష్, స్నేహ నరిసిహులు, కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ నర్సింహ్మలు, గ్రామ రైతు కోఆర్డినేటర్ భిక్షపతి, సోమిరెడ్డి, ఉపసర్పంచ్ చిన్న బుచ్చిరెడ్డి, వంగాల చిరంజీవి, దుర్గారెడ్డి, రాజు ఉన్నారు.

యాదవ సంఘానికి భవనం మంజూరు చేయండి

(క్లుప్తంగా)

ఉపాధి కూలీలకు కిట్ల పంపిణీ



కొడకండ్ల: జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి దయాకర్‌రావు అందించిన కిట్లను బుధవారం మండలకేంద్రంలోని జీపీ కార్యాలయం వద్ద డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కూలీలకు అందజేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఉపాధి కూలీలకు వాటర్ బాటిల్, టిఫిన్ బాక్స్, బ్యాగ్‌ను మంత్రి అందించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామోజీ, సర్పంచ్, ఎంపీటీసీలు మధుసూదన్, విజయలక్ష్మి, నసీరుద్దీన్, అమరేందర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

యాదవ సంఘానికి భవనం మంజూరు చేయండి

చిల్పూరు: వెంకటాద్రిపేటలో యాదవ సంఘానికి భవనం మంజూరు చేయాలని సంఘం బాధ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని సొసైటీ బాధ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. రవికుమార్, నోముల అంజయ్య, భిక్షపతి, రాజయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి



రఘునాథపల్లి: మండలంలోని వెల్ది మాజీ ఎంపీటీసీ చెంచు మల్లారెడ్డి (64) అనారోగ్యంతో సికింద్రాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి బుధవారం వెల్ది గ్రామానికి చేరుకొని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే రెడ్డి సంఘం తరఫున మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే సర్పంచ్ కొయ్యడ మల్లేష్, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్, రాసమల్ల కొమురయ్య సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దగోని రాజు వివిధ పార్టీల నాయకులు మల్లారెడ్డి భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

సంతాపం..

మల్లారెడ్డి భౌతికకాయానికి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పూలమాల వేసి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ కొయ్యడ మల్లేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, కుమార్‌గౌడ్, యాకస్వామి, పెద్దగోని యాదగిరి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి: జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకురాలు అనంతోజు రక్షిత అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు మద్దతుగా సమావేశం సోమ సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాకర్ల బాబు, కె. రమేశ్, మహేష్ పాల్గొన్నారు.

కూలిన విద్యుత్ స్తంభం



రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల రైల్వే గేట్ సమీపంలో బుధవారం సాయంత్రం విద్యుత్ స్తంభం కూలిన ఘటనలో తృటిలో ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. ఎడతెరిపి లేని వర్షాలతో భూమి పదునై రైల్వే గేట్ సమీపంలోని విద్యుత్ స్తంభం నేలకొరిగింది. జన సంచారం ఉండే ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభం నేలకొరగడంతో ఎల్‌టీ లైన్ తీగలు రోడ్డుపై పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. గ్రామంలో అంధకారం నెలకొనగా విద్యుత్ సిబ్బంది గ్రామానికి చేరుకొని విద్యుత్ పునరుద్ధరించారు.

కాంగ్రెస్‌కు ప్రజల్లో ఆదరణ

రఘునాథపల్లి: కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశేష ఆదరణ పెరుగుతోందని టీపీసీసీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కృష్ణ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పల్లెల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ పాలనతో ప్రజలు విసిగి పోయి ఉన్నారన్నారు. తెలంగాణలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రానుందన్నారు. కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

వసతి గృహాలపై అధికారుల నిర్లక్ష్యం

స్టేషన్‌ఘన్‌పూర్: వసతి గృహాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. మండల కేంద్రంలో పలు సంక్షేమ వసతి గృహాలను బుధవారం సంఘం నాయకుల జిల్లా బృందం సందర్శించింది. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం మాట్లాడుతూ.. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేక సంక్షేమ వసతి గృహాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటిని పరిష్కరించాలని ఇటీవల జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ప్రేమలత దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం డీఏఓకు మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో లవకుమార్, యాకన్న, వికాస్, వెంకన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

తోపుడు బండి బహూకరణ



పాలకుర్తి: మండలంలోని గూడూరు ఎస్టీ గురుకుల విద్యాలయానికి కత్తి సైదులు తోపుడు బండిని వాహనాన్ని బుధవారం బహూకరించారు. సర్పంచ్ మంద కొమురయ్య, మాజీ సర్పచ్ పుల్లయ్య, ప్రిన్సిపాల్ మనోహర, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

వర్షంలోనూ కొనసాగిన సమ్మె



బచ్చన్నపేట: ఒంటి కాలుపై నిల్చొని నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్/కొడకండ్ల/చిల్పూరు/బచ్చన్నపేట/రఘునాథపల్లి: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమ్మెను కొనసాగించారు. జీపీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా బుధవారం ఒంటికాలుపై నిల్చొని నిరసన తెలిపారు.



కొడకండ్లలో..



చిల్పూరులో..

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు



బోరు మోటార్‌ను ప్రారంభిస్తున్న జ్యోత్స్న

రఘునాథపల్లి: ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆర్టీసీ జనగామ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న అన్నారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం వేసిన బోరు మోటార్‌ను ఆమె స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని, ప్రజలు సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.శివకుమార్, సిబ్బంది, స్థానికులు కుర్ర సురేందర్‌గౌడ్, చీమలపాటి శ్రీనివాస్, మిల్క్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తర్వులిస్తేనే సమ్మె విరమణ

జీపీయూకేఎస్ జేఏసీ జిల్లా చైర్మన్ రాజు

దేవరుప్పుల: మంత్రి దయాకర్‌రావు ప్రకటనలకు పరిమితం కాకుండా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేయిస్తేనే జీపీ కార్మికుల సమ్మె విరమణ సాధ్యమని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు అన్నారు. బుధవారం స్థానిక జీపీ కార్మికుల సమ్మె దీక్ష వద్ద బస్వ రామచంద్రం అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయమైన హక్కుల సాధనకు పోరాడే కార్మికుల నైతికతను కాలరాసే విధానాలకు పాలకవర్గాలు స్వస్తి పలకాలని హితవు పలికారు. వెట్టిచాకిరీ చేస్తున్న కార్మికుల విషయంలో చిత్తశుద్ధి ఉంటే జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, సీపీఐ నాగెల్లి కిష్టయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాపర్తి రాజు

ఇప్పుడు గుర్తుకొచ్చాయా..?

చిల్పూరు: ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఇబ్బందులు పడితే పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులకు రైతు వేదికలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా అని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మండల కేంద్రంలో బుధవారం వారు మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడితే పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు కేవలం కాంగ్రెస్ పార్టీని విమర్శించేందుకు వాటిని వాడుకోవడం సిగ్గుచేటన్నారు. నాయకులు సురేష్, దుర్గాప్రసాద్, గట్టేష్, సునీల్, యాదిరెడ్డి ఉన్నారు.

ఎంసీహెచ్‌లో ఉచిత అల్పాహారం

జనగామ: లయన్స్ క్లబ్ జనగామ పూర్వ గవర్నర్ ఎస్.వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం జైన రమేష్ కుమారుడు జైన నందన్ పుట్టిన రోజు పురస్కరించుకొని జనగామ చంపక్‌హిల్స్ ఎంసీహెచ్ ఆవరణలో వరుసగా 19వ రోజు ఉచిత అల్పాహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పేద విద్యా ర్థులకు స్కూల్ ఫీజుతో పాటు నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్య, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీ సాయి, లయన్స్ క్లబ్ ఆఫ్ బి బాయ్స్, లయన్స్ క్లబ్ మిలీనియం క్లబ్ సభ్యులు జైన రమేష్, రాజ శేఖర్‌రెడ్డి, రాపాక విజయ్, మాచర్ల భిక్షపతి, రవి నాయక్, లగిషెట్టి కిషోర్, నల్ల యాదగిరి, అంబటి రాజయ్య పాల్గొన్నారు.



అల్పాహారం అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

నులిపురుగుల నివారణపై శ్రద్ధ పెట్టాలి



జనగామ రూరల్: నులి పురుగుల నివారణపై శ్రద్ధ పెట్టాలని వైద్యాధికారి శ్రీవిద్య అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గురువారం పట్టణంలోని అన్ని విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 22,669 మంది ఒకటి నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడానికి అన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు. సామాజిక వైద్యాధికారి సహమాన్, సిబ్బంది అనిత, ఉపేంద్ర, మంగ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి



దేవరుప్పుల: దళితవాడల్లో నిలువ నీడలేని పేదల అసంపూర్తి డబుల్‌బెడ్రూం నిర్మాణ పనులను ప్రభుత్వం యంత్రాంగం సత్వరమే నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మాధాపురం దళిత వాడలో మంత్రి దయాకర్‌రావు డబుల్‌బెడ్రూంలకు శంకుస్థాపన చేయగా ఆచరణలో నిలిచిపోయిన అసంపూర్తి పనులను ఆయన పరిశీలించారు. ఇదే కాలనీలో మృతిచెందిన పొందిన బెజుగం ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అధికారుల నిర్లక్ష్యంతో నిలువనీడలేని దళితుల దుస్థితిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు బాగాల నవీన్‌రెడ్డి, రాజు, నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ తల్లి రాములమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పరామర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్‌వీ గార్డెన్స్‌లో రాములమ్మ దశదిన ఖర్మ సందర్భంగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలను వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనిల్ రెడ్డి, సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, కోనేటి స్వామి, మాసపేట రవీందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, బావండ్ల కృష్ణంరాజు, సిద్దారెడ్డి, ఫిరోజ్, ఆంజనేయులు, గోపి, శ్రీధర్, జావీద్, నరేందర్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మండలంలోని కొడవటూర్‌లో మృతిచెందిన బండారపు పర్శరాములు కుటుంబ సభ్యులకు సర్వంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు మిన్నాలపురం కనుకయ్య, నాయకులు చెట్టె రాములు, నీల శ్రీనివాస్, కనుకాచారి, కరుణాకర్, సుధాకర్‌రెడ్డి, సుమన్, రమేష్, కృష్ణ, బాబు, సిద్దులు, గణేష్ పాల్గొన్నారు.

నగదు, బియ్యం అందజేత

మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లో ఇటీవల మృతి చెందిన గంధమల్ల శిరీష కుటుంబ సభ్యులకు కొండి బాగిరెడ్డిలక్ష్మమ్మ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు కొండి వెంకట్‌రెడ్డి రూ.2,500 నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉప సర్పంచ్ హరికృష్ణ, ఆంజనేయులు, బాల్‌రాజు, జంపయ్య, కిష్టయ్య ఉన్నారు.

ఖిలాషాపూర్‌లో..

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ బాలుర హాస్టల్ వాచ్‌మెన్ కాగితాల రాజ్‌కుమార్ అనారోగ్యంతో మరణించాడు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు శాగ సురేష్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఓదార్పు

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన పాలబోయిన సిద్దమ్మ ఇటీవల మృతి చెందింది. కాగా, కాంగ్రెస్ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ బుధవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశా రు. సురేష్, యాదవరెడ్డి, రజిని, శోభశ్రీనివాస్, సుప్రియ, నరేష్, ఎల్లయ్య, యాదగిరి ఉన్నారు.

దేవరుప్పుల: మండల కేంద్రంలో మృతి చెందిన ఒర్సు ప్రతాప్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నాయకులు రమేష్, చెల్మారెడ్డి, ప్రకాష్, శ్రీకాంత్, నిఖిల్, ఉపేందర్, కిషన్ ఉన్నారు.



బచ్చన్నపేట: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



చిల్పూరు: ఆర్థికసాయం అందజేస్తున్న ఇమ్మానుయేల్